మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

జోగళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జులై 20 ప్రభాతవార్త: ప్రమాదాలు సంభవించకుండా శిథి లావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, చెరువు కట్టలు తెగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందునా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లాలోని తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు సంబంధిత జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువు కట్టలు తెగిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు ఎలాంటి సెలవులు వినియోగించుకోకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతిశుక్రవారం డ్రైడే ను నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలు వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. టెలికాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్లు ముసిని, వెంకటేశ్వర్లు, నర్సింగరావు లతో పాటు జడ్పీసీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయితీ అధికారి , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వాగులు, నదుల వద్దకు వెళ్లరాదు

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 20 ప్రభాతవార్త : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎస్పీ డి. జానకి తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని, జిల్లా పరిధిలోని వివిధ బ్రిడ్జిలు, వాగుల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో ప్రజలకు బయటకు రాకుండా డప్పు చాటింపు చేయడం జరిగిందని, రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవరు కూడా అనవసరంగా బయటకు రాకూడదని సూచించారు. వాగులు, వంకలు, నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది. ఎవరు కూడా వాటి దగ్గరికి వెళ్లవద్దని హెచ్చరించారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను కానీ వైర్లను కానీ చేతులతో తాకరాదన్నారు. జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టల వద్దకు మత్స్యకారులు కానీ, ప్రజలు ఎవరుకూడా చేపల వేటకు వెళ్లరాదు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంటుందని, అతివేగంతో నడపరాదన్నారు. పిల్లలు, యువకులు నది దగ్గరకు ఎత్తైన జలాశయాల వద్దకు సెల్ఫీలు తీసుకోవడానికి కానీ ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని, ఎవరైనా ప్రమాదంలో చిక్కుకుంటే వెంటనే డయల్ 100 కానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి డిజాస్టర్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

పోలీస్ యంత్రాంగం సిద్ధం

ఎలాంటి ప్రమాదం తలెత్తినా క్షణాల్లో చేరుకుంటాం

వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి, జులై 20 ప్రభాతవార్త: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధి కారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రాగల 24-48 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పోలీస్ అధికారులు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్క రించడం జరుగుతుంది. డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలన్నారు. కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా అమరచింత, పెబ్బేరు, చిన్నంబావి మండలాలో నదీతీర గ్రామాల ప్రజలు, జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాగులు వంకలు మత్తడి దూకే అవకాశం ఉన్న నేప థ్యంలో ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్దకు వెళ్లొద్దన్నారు. జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపట వేటకు వెళ్లకూడదని సూచించారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని, వైర్లనుగానీ చేతులతో తాకవద్దన్నారు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ బి, వైద్య శాఖాధికారులతో సమన్వయం చేసు కుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతిలో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర ప్రధాన రహదారుల పై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసకొని, ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటుందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనాదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కావున జాగ్రత్తగా చూసుకొని ప్రయాణించాలని, వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయొద్దని సూచించారు.

కెఎల్ఐ రైతులకు ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ

రైతులతో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,జూలై 20,ప్రభాతవార్త : కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి కాల్వలు తీస్తున్న నేపథ్యంలో రైతులు తమకు గత ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని పేర్కొంటూ కాల్వల పనులు నిలిపివేస్తున్నారని తెలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి శనివారం సాయంత్రం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామానికి చేరుకుని రైతులను స్వయంగా కలిసి ప్రభుత్వం నుంచి వెంటనే నష్టపరిహారం చెల్లిం చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కాల్వల పనులను అడ్డుకుంటే వెల్కిచర్ల, భట్టుపల్లి, కరివెన, కొత్తూర్, తాటిపర్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఎమ్మెల్యే రైతులకు సర్ది చెప్పారు. ఎమ్మెల్యే జీఎంఆర్ హామీతో కాల్వల పనులు అడ్డుకోమని రైతులు ఎమ్మెల్యేకు సమాధానమిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గత రాత్రి వెల్కిచర్ల పరిసర ప్రాంతాలలో చిరుత దాడిలో గేదెలు,మేకలను కోల్పోయిన రైతులు శ్రీకాంత్, మల్లారెడ్డి, బాలస్వామిలను చిరుతదాడి వివరాలను అడిగి తెల్సుకున్నారు. నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట భూత్పూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సమావేశంలోమాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపి డికెఅరుణ

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- కాంగ్రెస్ రైతులను ముంచింది
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- 20 వేల మెజార్టీ ఇచ్చిన పేట ప్రజలకు రుణపడి ఉంటా
- నారాయణపేట బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపి డికెఅరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై20 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే షరతులు లేకుండా అన్ కండిషనల్‌గా ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపి డికె అరుణ డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో జరి గిన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలపడాలని చెప్పారు. నారాయణపేట జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు లోకల్ బాడీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా పోరాటాలు సిద్ధపడాలని దిశా నిర్దేశం చేశారు. రుణమాఫీ హామీపై అరుణమ్మఫైర్ అయ్యారు. ఎన్నికల కంటే ముందు షరతులు లేకుండారుణమాఫీ అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు మార్గద ర్శకాలు అంటున్నారని, రైతు భరోసా పేరుతో గప్పాలు కొట్టి మోసం చేశారని ఫైరయ్యారు. ఇప్పటివరకు వర్షాకాలానికి సంబ ంధించి, ప్రతి పాదనలు లేవు,రివ్యూలేదని పేర్కొన్నారు. మహిళలకు 2500 అన్నారు ఇవ్వలేదు, యువతకుల స్కూటీలు అన్నారు అదీ లేదు, ఫ్రీ బస్ స్కీమ్ అమలులోనూ ఫెయిల్‌అయ్యారని విమర్శిం చారు. ఇవన్నీ సమస్యలపై ప్రజల పక్షాన ఉండి పోరాటాలు చేయలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పోరాటాలకు కార్యకర్తలు బిజెపిని క్షేత్రస్థాయిలో మరింత బలపర్చుకోవాల్సిన అవసరం ఉందని దిశానిర్దేశం చేశారు. మూడోసారి మోడీ గెలుపులో మహబూబ్‌నగర్ స్థానం ఉండటం శుభపరిణామమ ని, పాలమూరు పార్లమెంటులో బిజెపి గెలు పు ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలు ఒక సీఎం తనమీద విమర్శలు చేస్తూ, ప్రతిక్షణం కుట్రలు చేస్తూ ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవేమీ ఫలించలేదన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని దెబ్బ తీసేందుకు కాంగ్రెస్ అన్ని రకాల కుట్రలు చేసిందన్నారు.

స్థానిక సంస్థల్లో గెలవాలి: తనకు 20 వేల మెజార్టీ ఇచ్చిన నారా యణపేట ప్రజలకు రుణపడి ఉంటానని ఎంపి డికె అరుణ తెలిపారు. నారాయణపేటలో ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికలోన గెలవాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలపర్చుకున్నప్పుడే లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో గెలుస్తామని ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయ కుడు కృషి చేయాలని కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయి పోయిందని, భవిష్యత్‌లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అందుకు క్షేత్ర స్థాయిలో బలపడాలని పిలుపునిచ్చారు.

ప్రాజెక్టులకు జలకళ

- జూరాల నుంచి 12గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి
- ఆల్మట్టి నుంచి 65వేల క్యూసెక్కులు..
- నారాయణపూర్ నుంచి 22క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు..
- శ్రీశైలానికి కృష్ణమ్మ పరవళ్లు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 20, ప్రభాతవార్త : జూరాలకు జలకళ సంతరించుకున్నది. జూరాల జలా శయానికి ఎగువన, అటు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. శనివారం 6గంటల సమా చారం ప్రకారం 83వేల క్యూసెక్కుల వరద డ్యాంకు చేరింది. అవుట్‌ఫ్లో 86679 క్యూసెక్కులుగా నమో దైంది. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 318.516 మీటర్లు కాగా ప్రస్తుతం 317.580మీటర్లుగా ఉన్నది. అదేవిధంగా 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 7.798 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూ రాలకు ఎగువన ఉన్న ప్రాజెక్టులు పెద్ద ఎత్తున వరద చేరుతుండడంతో 12గేట్ల ద్వారా 86679 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జూరాలకు వరద వచ్చి చేరుతుండడంతో అధికారులు విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని ఏడు యూనిట్లలో 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. పవర్ హౌజ్‌కు 34,733 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు, భీమా లిఫ్ -2కు 750, సమాంతర కాలువకు 300, నెట్టెం పాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు. కర్ణాటక లోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణ మ్మ పరవళ్లు తొక్కుతున్నది. దీంతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగు వన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జల కళ సంతరించుకుంటున్నది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీగా వరద చేరడంతో ఆల్మట్టి ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు. నారాయ ణపూర్ ప్రాజెక్టుకు 91వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో ప్రాజెక్టు నుంచి 22గేట్లు ఎత్తి 108860 క్యూసెక్కులు దిగువకు వదిలారు. నారాయణపూర్ పూర్తి సామర్థ్యం 492.25 మీటర్లు, 33.313 టీఎంసీలు, ప్రస్తుతం 29.615టీఎంసీలుగా ఉన్నది.

శ్రీశైలం జలాశయానికి..

జూరాల నుంచి 12గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లో నమోదైంది. రాత్రి 9గంటల సమాచారం ప్రకారం 99,894 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 814.5అడుగులు, 37.0334 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వనపర్తి ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అమరచింత, జులై 20 ప్రభాతవార్త : ఎగువ కురుస్తున్న వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీ వరదరావడంతో జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టును సందర్శించి ఎగువ నుంచి వస్తున్న వరదను ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎగువ నుంచి జూరాల ప్రాజెక్టుకు భారీ వరద వస్తుండడంతో నది లోపలికి ప్రజలను వెళ్లకుండా నది చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులు ఆదేశించారు. అలాగే జూరాల ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ పరిశీలించారు.ప్లాంటేషన్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఈజీఎస్ అధికారులకు చెప్పా రు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాపించకుండా గ్రామా లలో అధికారులు పారిశుద్ధ్య పనులను పరిశీలించి గ్రామాలలో ఎలాంటి పారిశుద్ధ్య లోపం ఉండకుండా అధికారులు మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్ పౌడర్లు చల్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు. జూరాల ప్రాజెక్టుకు వరద తాకిడి ఉన్నందు వల్ల మత్స్యకారులు, పశువుల కాపరీలు నది దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

జూరాల ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటిపై అధికారులును అడిగి తెలుసుకుంటున్న ఇంచార్జ్ కలెక్టర్

రోగులకు ఇబ్బంది రానీయొద్దు

- ఆత్మకూర్ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఆత్మకూర్, జులై 20 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గం గ్వార్ శనివారం రోజు సందర్శించి పరిశీలించారు. ఆత్మకూరు ఆసు పత్రిలోని పై కప్పు పెచ్చులు ఊడిపోతున్నాయంటూ గత వారం ప్రభా తవార్తలో ప్రచురితమైన విషయం పాఠశాలకు జీతమే ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శనివారం రోజు ఆసుపత్రిని పరిశీలించి పై కప్పు పరిసరాలను ఆసుపత్రి విషయాలను ప్రభుత్వ వైద్య సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్తులో కొనసాగుతున్న ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అన్ని రకాల వసతులు కల్పించేందుకు ప్రభుత్వంలో చర్చించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఆస్పత్రిలో చికిత్స పలువురు రోగులను కలెక్టర్ చికిత్స విధానాలు ఎలా జరుగుతున్నాయని తెలుసుకున్నారు. ఆత్మకూరు ఆసుపత్రి మరమ్మత్తులకు గాను అంతేకాకుండా పరిసర ప్రాంతంలో పరిశుభ్రతను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంబడి ఆత్మకూర్ తహశీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత ప్రభుత్వ వైద్యులు వైద్య సిబ్బంది ఉన్నారు.

పోలేపల్లి శివారులో చిరుత సంచారం

బిజినేపల్లి,జులై 20 ప్రభాతవార్త : దట్టమైన అడవులు చిట్టడువుల్లో ఉండాల్సి న చిరుతలు పల్లెల్లోని వ్యవసాయ పంట పొలాల్లో సంచరిస్తున్నాయి. పోలేపల్లి శివారులోని నాగమ్మకుంట ప్రాంతంలో చిరుత సంచారం తెలియడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు. రైతు గుమ్మకొండ రాములు నాగమ్మకుంట సమీపంలోని పంట పొలాల వద్దకు వెళ్లిన సమయంలో వర్షం కురుస్తుండగా చిరుత కనిపించినట్లు తెలిపాడు. చిరుత సంచారాన్ని తన సెల్‌ఫోన్‌లో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. వీడియోని చూసిన గ్రామస్తులు ఆందోళనకు గురై సమాచారాన్ని ఫారెస్టు అధికారులకు ఇచ్చారు. శనివారం ఫారెస్టు సెక్షన్ అధికారి చంటి చిరుత పులి సంచరించిన ప్రాంతంలో తిరిగి చిరుత పాదముద్రలు గుర్తించే ప్రయత్నం చేశారు. గత మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో పాదముద్రలు గుర్తించలేకపోయారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని చిరుత కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఫారెస్టు అధికారులు చెప్పారు. పంట పొలాల్లో ఒంటరిగా తిరగవద్దని పొలాల వద్ద పశు సంపదను కట్టి ఉంచరాదన్నారు. మాజీ సర్పంచ్ గంగారం అశోక్ ఫారెస్టు అధికారులు రక్షణ చర్యలు చేపట్టి చిరుతను బంధించాలని కోరారు. గత ఏప్రిల్ మాసంలో గంగారం పరిధిలోని పల్లె చింతల ఫారెస్టు బ్లాక్‌లో చిరుతలను గుర్తించడం జరిగిందని సంతోనోత్పత్తి సమయం కావడంతో చిరుతలు ఇటుగా రావడం అసాధ్యమని ఫారెస్టు అధికారులు తెలిపారు. అయినప్పటికి వసురంతండాకి మీద తండా భీమ్‌ుని తండా పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల ఆధారంగా చిరుత ఎటు నుంచి వచ్చిందో పరిశీలిస్తామని ఫారెస్టు అధికారులు అన్నారు. చిరుతను వీలైనంత త్వరగా బంధించే ప్రయత్నం చేస్తామని ఫారెస్టు అధికారులు గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

ఆధ్యాత్మిక చింతనతో జీవకోటి సుభిక్షం

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

యాగంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 20 ప్రభాతవార్త: అధ్యాత్మిక చింతనతో సకల జీవకోటి సుభిక్షంగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగ హోమాలతో సుభిక్షం, సంపూర్ణ ఆరోగ్యాలు ఏర్పడుతాయని ఆయన అన్నారు. శనివారం చండీహోమం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే మర్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించేందుకు చేపట్టిన ఆయుత చండీ యాగం దిగ్విజయం పూర్తి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. హోమ యాగాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు అన్ని రకాల దోషాలు తొలుగుతాయని, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దోషాలు తొలగిపోయేందుకు, వివాహాలు జరగని వారికి, సంతానం కలుగని వారి కోసం ప్రత్యేకంగా యాగం చేయడం జరిగిందన్నారు.

ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 20 ప్రభాతవార్త: బిజినపల్లి మండలంలోని సల్కర్‌పేట మాజీ ఎంపీటీసీ అంజి అనారోగ్యంతో నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని అంజికి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. శరీరానికి కావాల్సిన నీరు తీసుకోకపోవడం వల్లే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆందోళన చెందవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట కౌన్సిలర్ నిజాముద్దిన్, నాయకులు ఉన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల

ఎవరికి వైద్యం అందిస్తున్నారు..

- కోయిలకొండ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

కోయిల్‌కొండ, జులై 20 ప్రభాతవార్త : కోయిల్‌కొండ సివిల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులు లేరని ఎవరికి వైద్య సేవలు అందిస్తున్నాని, అసలు మీరు విధులకు హాజరవు తున్నారా లేదా అని ఆసుపత్రి వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతినిత్యం వైద్యులు ఆసు పత్రికి రావాలని సూచించారు. సరిపడా మందులు లేవని వైద్యులు కలెక్టర్‌కు తెలియ జేశారు. అక్కడి నుండి కలెక్టర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ముందున్న ఆటస్థలం అంత బురదమయంగా ఉండడంతో పాఠశాల హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి పాఠశాల విద్యార్థుల చేత చదివించారు. కొంతమంది విద్యార్థులకు చదవడానికి సైతం రాకపోవడంతో ఇవేమి చదువులంటూ కలెక్టర్ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల తీరు మారాలని సూచించారు. రెండు రోజులలో పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ భరత్, ఎంపిడిఓ కాళప్ప, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ బడికి పంపించాలి

ఆటవస్తువులపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త పద్మ

ఉప్పునుంతల, జులై 20 ప్రభాతవార్త: అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దేవదారికుంట తండా గ్రామ పంచాయతీ శివారుతండా గుట్టమీద తండాలో పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు బల్మూరుకు వచ్చిన ఆట,పాట సామాగ్రిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యకర్త అప్పోజు పద్మ మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను మన గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్‌కు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడి సెంటర్‌లో బాలింతలకు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఉప్పునుంతల,జులై 20 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధినేతి సోనియా గాంధీ నాయకత్వంలో రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న మడప తిప్పని నేతలకు క్షీరాభిషేకం చేశారు. శనివారం మండలంలోని లత్తిపూర్ గ్రామంలో గ్రామ కమిటి అధ్యక్షుడు మూడవ లక్ష్మీపతి ఆధ్వర్యంలో గ్రామంలోని నారీమణులు క్షీరాభిషేకం చేశారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని గతంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయగా, ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకుఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందని హర్షిస్తూ మహానేతలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతోనే పిల్లల భవిష్యత్తు

అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సూపర్‌వైజర్ బిపాషా

ఉప్పునుంతల,జులై 20 ప్రభాతవార్త: అంగన్‌వాడి కేంద్రాలతోనే పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని ఐసిడిఎస్ బల్మూర ప్రాజెక్టు పరిధిలోని ఉప్పునుంతల సెక్టార్‌లో ఈ నెల 15న ప్రారంభమైన అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజైన శనివారం మండలంలోని సదగోడు అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.కొంత మందిచిన్న పిల్లలనుఅంగన్‌వాడి కేంద్రంలో చేర్చుకున్నారు.అదే విధంగా అంగన్‌వాడి అంగన్‌వాడి కేంద్రంలో చదువుకున్న ఐదు మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఆమె వివరించారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ బిపాషతో పాటు అంగన్‌వాడి కార్యకర్తజంగమ్మ,పిల్లల తల్లులు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మందుబాబుల అడ్డాగా జడ్పిహెచ్ఎస్ హైస్కూలు

గద్వాల్ జులై 20 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామంలో ఈ సంఘటన జరిగింది. ఇలా విద్యార్థులు చదువుకునే స్కూళ్లలో మందుబాబులు ఇలా తప్పతాగి సీసాలు పగలగొట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. తనగల గ్రామ జడ్పిహెచ్ఎస్ మరియు పిఎస్‌స్కూల్ మందు బాబులకుఅడ్డాగా మారింది. చదువుల గుడిలో గ్రామప్రిడంకర్స్ ఈవిధంగా చేయడంచాలాదారుణం దయచేసి ఈ అంశాన్ని అందరూ కూడా ఖండించాలని అలాగే రాత్రి సమయంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హైకోర్టు జడ్జి శ్రీదేవికి ఘన స్వాగతం

హైకోర్టు జడ్జి శ్రీదేవికి స్వాగతం పలుకుతున్న ఎస్పీ

గద్వాల ప్రతినిధి జులై20 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెక్షన్స్ జడ్జి కోర్టు కార్యాలయభవన ప్రారంభోత్సవానికివిచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి గద్వాలఅడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తిజువ్వాడి శ్రీదేవికి జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు , అక్షయ గ్రాండ్ హోటల్ వద్ద పూల మొక్క అందజేసి ఆహ్వానం పలికారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మల్దకల్ జులై20 ప్రభాతవార్త: మల్దకల్ మండలం చర్లగార్లపాడు కు చెందిన బోయగూని నల్లన్న విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం కృష్ణరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా నల్లన్న కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా పటేల్ ప్రభాకర్‌రెడ్డి మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు.

అమరచింత మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఎన్నిక

అమరచింత జులై 20 ప్రభాతవార్త: అమరచింత మండలంలోని శనివారం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా మంత్రి శీను, మండల అధ్యక్షులుగా కారడి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సౌమ్యరాజు, రవి, ప్రధాన కార్యదర్శి కొంగరి భాస్కర్, సహకార దర్శిగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా క్రాంతిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ల మనోగ్రతల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కొట్టం ప్రతాప్ రెడ్డి, సాలెం రాజ్, జాకీర్, శేఖర్, సంతోష్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీధర్, విజయ్, మహేందర్, మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి

- మాజీ జడ్పిచైర్మన్ సరిత, మాజీ జడ్పిటిసి పద్మావతి
- బోయలగుడెం పాఠశాలను సందర్శించిన మాజీ జడ్పిచైర్మన్, మాజీ జడ్పిటసి

విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేస్తున్న సరిత

గద్వాల ప్రతినిధి జులై 20 ప్రభాతవార్త: గద్వాల తాలూకాలోని గట్టు మండలం బోయలగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను జడ్పి మాజీ చైర్మన్ సరిత, ధరూర్ మాజీ జడ్పిటిసి పద్మావతిలు కలిసి పరిశీలించారు. దెబ్బతిన్న తరగతి గదులు, మరమ్మత్తులు చేయించాలని అధికారులకు ఆదేశించారు. గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులకు మరమ్మత్తులు చేయాలని మాజీ జడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చరవాణిలో ఆదేశించారు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బోయగుడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మాజీ జడ్పిచైర్ పర్సన్ సరిత శనివారం వర్షపు నీటికి దెబ్బతిన్న పాఠశాల తరగతి గదులను పరిశీలన చేశారు. పూర్తిగా తరగతి గదులపై కప్పులు వర్షపు నీరు కారుతుండటంతో విద్యార్థులు భయాభ్రాంతులకు గురౌతూ విద్యాభ్యాసం చేస్తున్నట్లు సరిత దృష్టికి తీసుకువచ్చారు.అక్కడి విద్యార్థుల గోస విన్న ఆమె మనస్సు చలించి, అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు, విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరగకముందే త్వరితగతిన మరమ్మత్తులు నిర్వహించి, ప్రత్యామ్నాయంగాచర్యలు తీసుకుని విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సరిత అధికారులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నభోజనం పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా జెడ్పిహైస్కూల్ పాఠశాల ఆఫ్ గ్రేడ్ కావడంతో ఉపాధ్యాయుల కొరతను కూడా తీర్చేందుకు అధికారులతో మాట్లాడి భౌతికశాస్త్రం,సాంఘీక శాస్త్రం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ సబ్జెక్టుల కు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు, గ్రామస్తులకు సరిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ మండల మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్రయాదవ్, ప్రకాశ్‌గౌడ్, ఓంకార్, రవి కుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసినర్సప్ప, తిమ్మన్‌గౌడ్, చిన్నోనిపల్లివీరేష్, రజాక్, శేఖర్‌గౌడ్, ఇందువాసి రమేశ్, సుధీర్ గౌడ్, సద్దం ఉస్సేన్, ముని నాయుడు, శివ, అశోక్, నర్సింహులు, తిమ్మప్ప, ఆనంద్, ప్రతిష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బోయల గూడెం పాఠశాలను పరిశీలిస్తున్న మాజీ జడ్పిచైర్మన్ సరిత

పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత కీలకం

- తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం బాలమణి

సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

ఉప్పునుంతల,జులై 20 ప్రభాతవార్త: విద్యతో పాటు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత కీలకమని హెచ్ఎం బాలమణి సూచించారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాలమణి మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించి ఇంటికి వెళ్లిన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించి టీవిలు, మొబైల్ ఫోన్ లాంటివి ఇవ్వకుండా చూడాలని, పాఠశాలలో ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులు నేర్చుకున్న సామర్థ్య సాధన కోసం ఇంటింటి చదువులా పంట యావిని ఉపయోగించాలన్నారు. పిల్లల ప్రగతి నివేదికను తల్లిదండ్రుల ముందు చదివి వినిపించారు.ప్రతినెల 3వ శనివారంసమావేశం ఉంటుందని పార్టీ కార్యక్రమాలు, పాఠశాల నిర్వహణ అభివృద్ధి సంబంధించిన పనుల్లో మీ వృత్తికి సంబంధించిన విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని హెచ్ఎం కోరారు.సమావేశంలో ఆ పాఠశాల హెచ్ఎంబాలమణితో పాటు శ్రీనివాసులు, వెంకటేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాతుకుల రామచంద్రయ్య, ఆలూరు లింగమయ్య, బొల్లె పర్వతాలు, ఆలూరు తిరుపతయ్య, సున్నం కురుమయ్య, మల్లయ్య, సునిత, శారద, శిరీష, లలిత,కల్పన,యాదమ్మ, వెంకటమ్మ, చంద్రకళ, శ్రీలత పాల్గొన్నారు.

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పున:ర్జీవనం తీసుకురావాలి

- మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ రఘునాథ్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి జులై 20 ప్రభాతవార్త: రైతన్నలకు పంట యూనిట్ 2 లక్షల రుణమాఫీ చేస్తున్నందుకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కి గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్, డా.రఘునాథ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని పంటలు సస్యశ్యామలం చేయుటకు ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యం 4 టీఎంసీల నుండి 10 టీఎంసీలకు పెంచాలని కోరారు. ముందుగా రాయపురం దగ్గర గట్టు ఎత్తిపోతల దగ్గర రిజర్వాయర్ సామర్థ్యం 1.3టీఎంసీ నుండి 5 టీఎంసీ, లేక 10 టీఎంసీ నిలువ సామర్థ్యం నిర్మించాలని సూచనలు చేశారు. అప్పుడు ఎటువంటి ఇబ్బందులు రావన్నారు. కృష్ణనది నుండి అధిక సామర్థ్యం ఉన్న పంపులు అమర్చి లైదర్ సిస్టం ద్వారా పైపులు అమర్చి నీరు నింపవచ్చు అన్నారు. ఆర్‌డిఎస్ తుమ్మిళ్ల పథకాలకు రాయాపురం రిజర్వాయర్ నీళ్ల పారించవచ్చు అన్నారు. ద్యాగ దొడ్డి, ఖమ్మంపాడు మధ్య 15 టీఎంసీల రిజర్వాయర్ కట్టి కృష్ణనది నీళ్ల అపితే హైడ్రో ఎలెక్ట్రికల్, అవసరం ఉన్నప్పుడు జూరాల ప్రాజెక్టు ఆధారపడి చిన్న, చిన్న ప్రాజెక్టులకు సాగు, త్రాగునీరు సరఫరా చేయవచ్చు అన్నారు. కరువు కాలంలో కర్ణాటకపై ఆధారపడిన చిన్న, చిన్న ప్రాజెక్టు కరువుకాలంలో కూడా మనం కర్ణాటక రాష్ట్రంపై ఆధారపడాల్సిన అవసరం కూడా ఉండదు అన్నారు. కృష్ణనది పై తెలంగాణ రాష్ట్రంలో పిజెపి డ్యామ్ మొదటి ప్రాజెక్టు అన్నారు. కావున ఎలాంటి ఇబ్బందిలేదన్నారు. వరద నీటిని 318.5 ఎంఎన్ఎల్ మనం కాపాడుకుంటే ముందు తరాల ప్రజలకు మేలు చేసిన వాళము అవుతామన్నారు. శ్రీశైలం నీరు ఆంధ్రప్రాంతానికి తరలించుకుని పోతున్నారన్నారు. నాగార్జున సాగర్ నీళ్లలో ఎడమకాలువ కంటే, కుడికాలువకు ఎక్కువ నీళ్ల వాడుకుని ఆంధ్రప్రాంత రైతులు లాభపడుతున్నారన్నారు. ఇంజ నీర్ కె.ఎల్.రావు సలహాలతో గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు నాగార్జున సాగర్ కింద నల్గోండ ప్రాంతం సాగునీరు ఆయకట్టు నుంచి పులిచింతల బహుళార్థక సాగు,విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు కృష్ణనదిపై కట్టి తెలంగాణకు రావాల్సిన విద్యుత్ శక్తి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాట సరైన విధంగా ఇవ్వలేన్నారు. దీనిపై వాదోపవాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కావున మనపరిధిలో నీరు నిలువ చేసుకోవాలన్నారు. విశ్రాంత సాగునీటి ఇంజనీర్లు పునర్జీవనం చేయాలని సవివరమైన రిపోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరిశీలిస్తామని చేయలేదన్నారు.ఇప్పటి ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. కావున ఇంజనీరింగ్ అధికారులు విశ్రాంత సాగునీటి ఇంజనీర్లు సాగునీటి రంగ నిపుణులు, మేధావివర్గంతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర కృష్ణనదిపరివాహక ప్రాంతంలో 318.5ఎంఎస్ఎల్ వరదనీటిని కాపాడుకుని ఈ ప్రాంత ప్రజలను, రైతులను ఆదుకోగలరని మనవి చేసుకుంటున్నాము అన్నారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్‌రావు మాట్లాడుతూ పై విషయములన్ని రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి వర్యులకు, నాగర్‌కర్నూల్ యంపి మల్లురవికి, ఇరిగేషన్ కార్యదర్శి కి స్థానిక రాజకీయ నాయకులకు, విశ్రాంత ఇంజనీర్ల ఉద్యోగుల సంఘ ప్రతినిధులకు మెమోరాండం ద్వారా సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు అచ్చన్నగౌడ్, రైతు నాయకులు వెంకట్రామిరెడ్డి, ఉన్నారు.

విద్యార్థి చదువు, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు.

మల్దకల్ జులై 20 ప్రభాతవార్త: మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి ప్రధానోపాధ్యాయులు జి.మహేశ్ కుమార్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై వారి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటి దగ్గర తమ పిల్లలు చెడు వ్యసనాలకు బానిస కాకుండా, పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్ పై సాయంత్రం సమయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ముఖ్యంగా తమ పిల్లలను ప్రతి చేనులో పనిచేయనీయకుండగా, ప్రత్తి పొలాలకు తీసుకెళ్లకుండగా విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. మీలాంటి బాధలు భవిష్యత్తులో మీ పిల్లలు పడకూడదని అందుకు విద్యాపరంగా తమ పిల్లలపై దృష్టి పెట్టాలని అన్నారు. అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల పాఠాలను పాఠంగా భావించకుండా తమ జీవితాలను చక్కదిద్దుకునేందుకు దిశానిర్దేశం చేసుకోవాలని సూచించారు. వచ్చే పదవతరగతి సంవత్సర పరీక్ష ఫలితాలలో అత్యున్నతమైన మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు జన్మనిచ్చిన బిజ్వారం గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. గతంలో ఇదే పాఠశాలలో ఎంతో మంది ఉన్నతమైన విద్యావంతులు ఈ పాఠశాలలో చదువుకుని గొప్పగొప్పస్థాయిలో ఉన్నారని వారికి ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులుబోదించే పాఠాలు అర్థంకాని సమయంలో డైరెక్టుగా అడిగి తన సమస్యలకు జవాబు సంపాదించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమాజంలో అన్ని మతాల ప్రజలకు గుడి మసీదు చర్చి ఎంతటి ప్రాముఖ్యమో, అదే విధంగా అన్ని మతాల ప్రజలకు బడిని కూడా దైవంగా మలుచుకోవాలని అన్నారు. అప్పుడే పాఠశాలకు ప్రత్యేకత ఉంటుందని అన్నారు. అదే విధంగాపాఠశాలలో ఉన్న సమస్యలనువిద్యార్థి తల్లిదండ్రుల ముందు ఉంచారు. తల్లిదండ్రులు స్పందిస్తూ పాఠశాలలోని సమస్యలను పరిష్కరించే విధంగా మా వంతుగా కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా ఖాళీ సమయంలో మా పిల్లలకు చదువుతో పాటు క్రీడలు ఏర్పాటు చేయాలని అన్నారు. మధ్యాహ్నం భోజన సమయంలో నాణ్యత గల భోజనం అందించాలని అన్నారు. సమస్యలను విన్నఉపాధ్యాయులు తప్పకుండగా మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల గ్రామ కమిటీ చైర్మన్ నీలమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

కృష్ణయ్య, బిసి గ్రామ అధ్యక్షులు రాములు, నవీన్‌రెడ్డి, అంజయ్య, బాల కిషన్, వంశీ, సురెందర్, రాములు, గంగాధర్‌రెడ్డి, శ్రీను, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్,జులై 20 ప్రభాతవార్త: సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలో భాగంగా గురువారం లక్ష రూపాయ వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం పట్ల శనివారం రాజాపూర్ మండలం ఈద్గాన్‌పల్లి రైతు వేదిక దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. క్షీరాభిషేకం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి పంచాక్షరీ, యువజన కాంగ్రెస్ వైస ప్రెసిడెంట్

అదనపు సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసిన హైకోర్టు జడ్జి

గద్వాల ప్రతినిధి జులై 20 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల్ జిల్లా కేయల్ఐ గెస్టు హౌజ్‌లో ఏర్పాటు చేసిన అదనపు సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెక్షన్స్ జడ్జ్ కోర్టు కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి గద్వాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.కుషా, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ లతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవికి, జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అక్షయ గ్రాండ్ హోటల్ వద్ద వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కండ్లపురం కవిత, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘు, రామిరెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పూర్తి చేసి ప్రమాదాలు నివారించండి

గాంధీ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్నటువంటి అండర్ డ్రైనేజీ అసంపూర్తి నిర్మాణం

ఆత్మకూర్ జులై20 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని గాంధీ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్నటువంటి అండర్ డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే పూర్తి చేసి ప్రమాదాలు నివారించల్సిందిగా పట్టణ ప్రజలు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలోని వాల్మీకినగర్ సంజయ్ నగర్ బీసీ కాలనీ ఇతర కాల నీల నుండి ప్రజలు ప్రతినిత్యం గాంధీ చౌరస్తా మీదుగా వాహనాలపై రాక పోకలు కొనసాగిస్తుంటారు గడిచిన 15 రోజులుగా గాంధీ చౌరస్తా సమీపంలో డ్రైనేజీ నిర్మించేందుకు గుంతలు తవ్వి నేటి వరకు నిర్మాణం పూర్తి చేయకుండానే వదిలివేయడంతో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రతినిత్యం వందలాదిగా వచ్చిపోతున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చేయక పోవడం మూలంగా పలువురు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే గాంధీ చౌరస్తాలో సిసిరోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో కేవలం ఆత్మకూరు కొత్తకోట ఆత్మకూరు మహబూబ్‌నగర్ వెళ్లే వాహనాలు ఒకవైపు మాత్రమే ప్రయాణించడం మూలంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తయినప్పటికీ నేటికీ ప్రారంభించకపోవడం మూలంగా ఒకవైపు ప్రయాణాలు కొనసాగిస్తున్న ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నామని అటు మున్సిపల్ కమిషనర్ కు ఇటు మున్సిపల్ చైర్ పర్సన్ లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ స్పందించి గాంధీ చౌరస్తా సమీపంలో నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీని తక్షణమే పూర్తి చేసి ప్రజల రాకపోకలకు అడ్డంకులు తొలగించాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.మున్సిపల్ చైర్మన్ వివరణ. పట్టణంలోని గాంధీ చౌరస్తా సమీపంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మిస్తున్న మూలంగా వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని గుర్తించుకుని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ప్రభాతవార్తకు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

భూత్పూర్,జూలై 20,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోరి ఏకకాలంలో రు.2లక్షల రుణమాఫీ చేసినందున భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో రైతులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రైతులకు అండగా వ్యవహరిస్తోందని అన్నారు.రైతులందరూ కలిసి వెల్కిచర్ల గ్రామ రోడ్డు చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే జీఎంఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు.

హైకోర్టు జడ్జి శ్రీదేవిని కలిసిన గద్వాల న్యాయవాదులు

**గద్వాల ప్రత

నవోదయ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి,జులై 20 ప్రభాతవార్త: వట్టెం జవమర్ నవోదయ విద్యాలయంలో 2024,25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి. భాస్కర్‌కుమార్ శనివారం వెల్లడించారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోడానికి అర్హులన్నారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదవ తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ ఉండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి పాలమూరు జిల్లాలోనిదై ఉండాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చనివివరించారు.ఇందుకు గానుప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధృవపత్రం,ఫొటోతో దరఖాస్తును ఆన్‌లైన్‌లోసమర్పించవచ్చని, 2024 సెప్టెంబర్ నెల16వ తేదీ చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలాచూడాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.ప్రవేశపరీక్ష జనవరి 18, 2025న ఉమ్మడిజిల్లాలోని వివిధ పరీక్షాకేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు ప్రాస్పెక్టస్ కొరకుడబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ,జిఓవి.ఇన్ చూడాలన్నారు.

మెరిటేకే ప్రాధాన్యం: నవోదయలో ప్రవేశానికి ప్రతిభ గల విద్యార్థుల మెరిట్ తుది ప్రామాణికమని ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. కొన్ని ప్రాంతాలలో కొంతమంది అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి డబ్బు ఇస్తే సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకుంటున్నారని ఇది పూర్తిగా అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి సిబిఎస్ఇ ద్వారాఎంపిక చేయబడతారని వివరించారు. ఎవరైనా ఇలా మభ్యపెట్టి, మోసం చేస్తే వారి వివరాలతో తెలియపరచాలని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ నూతన సలహాదారుని కలిసిన మాజీ ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వ నూతన సలహాదారుని కలిసి సత్కరించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల జులై 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మాజీ ఎంపీ కే.కేశవరావును ప్రభుత్వం నూతనంగా మాజీ ఎంపీ కే.కేశవరావును ప్రభుత్వ సలహాదారునుగా నియమించగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

గుడిగండ్లలో వన మహోత్సవం

మొక్కలు అందజేస్తున్న దృశ్యం

మక్తల్,జులై 20 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని గుడిగండ్ల ప్రాథమిక పాఠశాలలో శనివారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్దకు పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంపిడిఓ గోవిందరావు పర్యావరణ పరిరక్షణ అంశంపై అవగాహన కల్పించి, వారితో మొక్కలను నాటించారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద తప్పనిసరిగా మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు రెండు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయులు హిమంబిందు, పార్వతి, మంజుల పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

ఇంఛార్జి ఎంపిడిఓ విజయకుమారి

బాలానగర్,జులై 20 ప్రభాతవార్త: బాలానగర్ మండల ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో చెత్తా, చెదారం వేయకుండా పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో శానిటేషన్ సామాగ్రిని అందుబాటులో ఉంచామని, వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలందరూ వ్యక్తిగత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంఛార్జి ఎంపిడిఓ విజయకుమారి సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని, పాతబడిన ఇళ్లల్లో ఉన్న ప్రజలు జాగ్రత్త వహించాలని లేదా ప్రత్నామ్నయ ఆవాసం చూసుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులు ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

నివేదితలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ

కొత్తకోట జులై 20 ప్రభాతవార్త: మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందామనే ఉద్దేశంతో కొత్తకోట పట్టణ కేంద్రంలోని నివేదిత కాన్సెప్ట్ స్కూల్ యుకేజి చిన్నారులు తమ పాఠ్యాంశంలో భాగంగా ఘనంగా సేవ్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులను ధరించి వివిధ మొక్కలతో ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల ప్రాంగణంలో నాటారు. సేవ్ ఎన్విరాన్మెంట్, ప్లాంట్ ట్రీస్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీసారు.అనంతరం పర్యావరణ గూర్చిఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రయ్య,వైస్ ప్రిన్సిపాల్ వీణ, కో ఆర్డినేటర్ స్వప్న, ఉపాధ్యాయ సుధ, షబానా,సరళ,భవాని, సుష్మా, ఖామర్ పాల్గొన్నారు.

100 మందికి ఉచిత ఫినో బ్యాంకు ఖాతాలు

గద్వాల ప్రతినిధి,జులై 20 ప్రభాతవార్త: గద్వాల మునిసిపల్ 31 వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బస్ డిపో వెనుక భాగము అంగన్వాడి కేంద్రంలో ఫినో బ్యాంకు వారి ఫ్రీ అకౌంట్ ఓపెన్ చేసి ఎటిఎం కార్డు కూడా వెంటనే ఇచ్చారు ఈ అకౌంట్ అన్ని రకాల ప్రభుత్వం స్కీమ్స్‌కు ఉపయోగపడుతుందని కౌన్సిలర్ నరహరి శ్రీనివాస్ తెలిపారు .ఈ ఫ్రీ అకౌంట్ శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 100 మందికి అకౌంటు ఓపెన్ చేయడం జరిగినదని కౌన్సిలర్ నరహరి తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి అరుదైన గౌరవం

మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పల్లెపాగు ప్రశాంత్

కొత్తకోట జులై 20 ప్రభాతవార్త: 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని భుజాన వేసుకొని కష్ట నష్టాలకు, అవమానాలకు ఓర్చుకొని పార్టీనే నమ్ముకొని పని చేసిన సీనియర్ నాయకులు కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన పల్లెపాగు ప్రశాంత్ కు మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. శుక్రవారం అందుకు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం నుండి విడుదల అయ్యాయి. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. క్రమశిక్షణ, పార్టీ నియమ నిబంధనలకు పెట్టిందే పేరు అన్నట్టుగా పార్టీలో కొనసాగారు. అధికారంలో ఉన్నా లెకున్నా ఓ సామాన్య కార్యకర్తలాగ పని చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే మేజర్ గ్రామపంచాయతీ కొత్తకోటలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గ పనిచేశారు.కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా పని చేశారు. అ నిబద్ధతోనే ఉమ్మడి మండలలా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రెండు పర్యాయలు పని చేసి ఉమ్మడి మండలాలతో పాటు ఉమ్మడి జిల్లాలోనే సూపరిచితుడిగా అందరి మన్ననలు పొందారు. అ తర్వాత అంచేలాంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 10 సంవత్సరాలు అధికారం లేకున్నా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రస్తుతం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో కలిసి పని చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధు సూదన్‌రెడ్డి గెలుపుకు కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను సమన్వయం ఎప్పటికప్పుడు పలు సూచనలుసలహాలు ఇస్తూ పార్టీని బలోపేతం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో కూడా చురుకుగా పని చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొన సాగుతు కొత్తకోటలో కాంగ్రెస్ పార్టీకి పిల్లర్‌లా ఉన్నారని చెప్పడంలో సందేహం లేదు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాకు మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పార్టీ లైన్ పని చేస్తానని తెలిపారు. సహకరించిన ప్రతి నాయకునికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

కాంగ్రెస్ పార్టీ నా బాధ్యతను మరింత పెంచింది

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్

కొత్తకోట జులై 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ నా బాధ్యతను మరింత పెంచిందని ఇక నుండి పార్టీ కొరకు మరింత కష్టపడుతనని మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డులో రైతుల పక్షాన పని చేస్తానని రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చిన మీ ఆధ్వర్యంలో పరిష్కరించే దిశగా పని చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్‌ను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, అమర్‌రెడ్డి, మిరాసిపల్లి సాయిరెడ్డి, కొన్నూర్ శరత్‌రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30వ తేదీల్లోగా రైతు బీమా రెన్యువల్ చేసుకోవాలి

ఇటిక్యాల జులై 20 ప్రభాతవార్త: పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులు రైతు బీమా రెన్యువల్ కొరకు ఈనెల 30 లోగా రైతు బీమా చేసుకోవాలని అలాగే ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలను ఈనెల 30వ తేదీలోగా వ్యవసాయ అధికారులు నమోదు చేయాలని అల్లంపూరు డివిజన్ వ్యవసాయ సంచాలకులు సక్రియ నాయక్ ఆదేశించారు. శనివారం అల్లంపూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సక్రియ నాయక్ అల్లంపూర్ డివిజన్‌లోని మండలాలైన అల్లంపూరు ఉండవెల్లి మానవపాడు ఇటిక్యాల ఎర్రవల్లి మండలాలకు సంబంధించిన వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి రైతు వేదికలో సాయంత్రం ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మూడు ప్రధానమైన అంశాలలో అనగా పంటల నమోదు కార్యక్రమం ఖరీఫ్ సీజన్లో సాగు అయిన వివిధ పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి ఈనెల 30వ తేది వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుల రునమాఫీ పథకంపై వ్యవసాయాధికారులు విస్తరణ అధికారులు రుణమాఫీ కి సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటేవారిని నేరుగా సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. అదే విధంగా రైతు బీమా పథకం 2024 సంవత్సరంలో

మాట్లాడుతున్న డివిజన్ సహాయ సంచాలకులు సక్రియ నాయక్

రెన్యువల్ చేసుకోవాల్సిన రైతులు. అదే విధంగా కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన రైతులు అలాగే పోయినసారి బీమా చేయించుకోకుండా మిగిలి ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు వివరించారు. అలాగే రెన్యువల్ కొరకు ఈనెల 30వ తేదిలోపు అలాగే కొత్తపాసు పుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 15 లోపు రైతు బీమా చేసుకుని దరఖాస్తులో నామిని పేరును నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు అనిత, సురేఖ, ఎండి ఆయుబ్, వివిధ మండలాల ఏఈఓలు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

వెల్దండ, జూలై20 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని ఎవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి వర్షానికి సైతం లెక్క చేయకుండా ప్రజలు శిబిరాన్ని సందర్శించి కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. శిబిరాన్ని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు సందర్శించి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 27వ తేదీ వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, నరేందర్‌గౌడ్, మల్లయ్య, శివ, కొండలుయాదవ్, యూసుఫ్, గణేష్, హసన్, శ్రీపతి, మహేష్, శేఖర్, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, జూలై 20 ప్రభాతవార్త: బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని చల్లంపల్లి గ్రామానికి చెందిన పోలే పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగారూ.10వేలఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలోబాలస్వామిగౌడ్,కొండలు,తిరుపతయ్య,నరేష్ ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి సన్మానం

వెల్దండ, జూలై 20 ప్రభాతవార్త: వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి ప్రాథమిక పాఠశాలలో 12 సంవత్సరాలుగా శ్వేత ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న టీచర్‌కు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో గ్రామస్తులు రాజు,రాంచందర్,భారతమ్మ,వసంత,సైదులు,రఫి, మల్లేష్ ఉన్నారు.

మసీద్ స్థలం కోసం ఆర్థిక సాయం

రేవల్లి జులై 20 ప్రభాతవార్త: మండల కేంద్రంలో జామియా మసీద్ స్థలం ఏర్పాటు కోసం శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రేవల్లి ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, సత్యశీలారెడ్డి, జామీయా మసీద్ కమిటీ అధ్యక్షులు షఫీ అహ్మద్, యమ్ డి ఖాదర్ పాషా, యమ్ డి అజీమ్ పాషా, సలీం, షాబుద్దీన్, మహబూబ్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత

విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న

కల్వకుర్తి, జూలై 20 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేదింటి ఆడబిడ్డ ఆదిలక్ష్మీ, భవిజ్ఞ, ఆరాధ్య, నాజ్మీన్ షరీఫ్, దీప్తి,ఆర్ట్స్ సైన్స్ గ్రూప్‌లో స్టేట్‌ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎంప్లాయిస్ వాయిస్ ఎడిటర్ కేవి వాట్సాప్ ద్వారా సమాచారం తెలుసుకొని శనివారం కళాశాలకు విచ్చేసి రూ.30వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదరికాన్ని లెక్క చేయకుండా చక్కగా చదివి కల్వకుర్తి పట్టణానికి, కళాశాలకు మంచి పేరు తెచ్చేలా కృషి చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆర్థికంగా ఎవరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, మీకు కావాల్సిన సహాయ సహకారాలు అందించేలా మేము కృషి చేస్తామని, మీరు మంచిగా చదువుకొని ర్యాంకులు సాధించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మల్లయ్య, శ్రీధర్, వేణు, సదానందంగౌడ్, రమాకాంత్, మహబూబ్‌అలీ, మల్లేష్, రాజేష్, గిరిబాబు, పరుశరాం, శ్రీనివాస్, లక్ష్మయ్య, సంతోష్‌గౌడ్, బాలయ్య తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై20 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని బీ.ఎస్.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం బీ.ఎస్.ఎఫ్.ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ నోడల్ అధికారికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పూరైన విద్యార్థులు సర్టిఫికెట్స్ కోసం కళాశాలలకు వెళ్తే ఫీజులు కట్టాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెండింగ్ స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సాయిరాం, రవి, అభిషేక్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకం

కల్వకుర్తిటౌన్, జూలై 20 ప్రభాతవార్త: మున్సిపాలిటిల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారుల కృషితో పాటు పారిశుధ్య సిబ్బంది పాత్ర కీలకమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. వర్షాలంలో పారిశుధ్య కార్మికులు ఇబ్బందులు పడకుండా శనివారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్స్, సేఫ్టీ మెజర్స్, గంషాష్, చేతి గ్లౌస్,రేడియం జాకెట్స్‌తో పాటుమున్సిపాలిటి అభివృద్ధిలో భాగంగా మొక్కలు నాటుటకుఉపయోగించే మెటిరీయల్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ షాహేద్, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రైతు రుణమాఫీ హర్షణీయం

మహబూబ్‌నగర్ యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ బండ గిరిప్రసాద్

జడ్చర్ల,జులై 20 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయడం సంతోషించదగ్గ విషయమని మహబూబ్‌నగర్ యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ బండ గిరిప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలో భాగంగా గురువారం రూ.లక్ష వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు.

వానలతో అప్రమత్తంగా ఉండండి

- భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్,జూలై20,ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో గడిచిన మూడ్రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సూచించారు.పాడుపడ్డ పాత మట్టి ఇళ్లు,రేకుల షెడ్లు,పూరి గుడిసెలలో నివాసముంటున్న సామాన్య ప్రజలు ముందు జాగ్రత్తలతో జాగురూకతతో వ్యవహరిస్తూ మసలు కోవాలని కోరారు.తమ మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి సిబ్బందిని ఎప్పటికప్పుడు మత్తం చేసి వార్డులలో పరిశీలనకు పంపుతున్నారని పేర్కొన్నారు.బురద గుంటలు,గుంతలు పడిన రోడ్లపై నడిచే పాదచారులు జాగ్రత్తలు పాటించాలని,వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలను తోలి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు.వర్షాలు ఇంకా కొనసాగే అవకాశాలున్నందున చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. చెర్వులు, కుంటల సమీపంలో ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాకాలంలో రైతులు బోరు బావుల వద్ద,వ్యవసాయ పంపుసెట్ల వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని చైర్మన్ సూచించారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

కొత్తకోట జులై 20 ప్రభాతవార్త: కొత్తకోట మండలం రామకృష్ణ పురం గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్ శివరాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ చిత్రపటాలకు గ్రామ రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ తెలంగాణ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధానలక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తు న్నారని.... ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం విషయంలో మాత్రం .. ఇచ్చిన మాటకు కట్టుబడే ఉన్నారని అన్నారు. ఋణమాఫీ కావడంతో రైతులు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన గ్యారేంటీలలో ఒక్కో గ్యారేంటీని నెరవెరుస్తూ రాష్ట్ర సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు పాలాభిషేకం చేసి సీఎం రేవంత్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంరగెస్ పార్టీ సీనియర్ నాయకులు ముళ్ళమల్ల చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగరాజు, వెంకటేష్, భారతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేస్తున్న దృశ్యం

ఖిల్లాఘనపురం జులై20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డితోకలిసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 39 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి

శ్రీసంత్ మఠ మూల సంస్థానంలో ఎంపి అరుణ పూజలు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 20 ప్రభాతవార్త: నారాయణ పేటలోని శ్రీ శక్తి పీఠం లో ఎంపి అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ పేటలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి వచ్చిన ఎంపి అరుణమ్మ పట్టణంలో ప్రముఖ శక్తిపీఠం శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాదరంగా స్వాగతించి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆచార సంప్రదాయాల ప్రకారం స్వాగతించి లక్ష్మిదేవి దర్శన ఏర్పాట్లు చేసిన శక్తిపీఠం అర్చకులు, వేద పండితులు అనంతరం ఆశీర్వచనాలు అందజేశారు. అమ్మ వారి ఆశీస్సులతో అన్ని విజయాలే కలుగుతాయని శక్తిపీఠం శాంతనంద స్వామీజీ డికె అరుణను ఆశీర్వదించారు.

పూజలు నిర్వహిస్తున్న డికె అరుణ

కళ్యాణ లక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

పెద్దమందడి జులై20 ప్రభాతవార్త : మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు చెవ్వ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో పెద్దమందడి ఎంపీడీఓ కార్యాలయంలో జగత్‌పల్లి గ్రామానికి చెందిన ముష్టి కృష్ణమ్మకు రూ. 60వేలు, గుమ్మడం మనెమ్మ రూ. 6వేలు, ఆకుల మనెమ్మ రూ. 6 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పంపిణీ చేశారు. కానాయపల్లి వెంకటయ్య కూతురుకి కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వర్షాలతో కుంటలుగా మారిన కాలనీ

వనపర్తి టౌన్ జులై 20 ప్రభాతవార్త: అకాలంగా కురుస్తున్న వర్షం కారణంగా ఇంద్ర కాలనీ దగ్గర నీరు మల్లుకొని నీటి కుంటల ఏర్పడడంతో ఈ విధమైన నీటికుంట ఏర్పడడం వల్ల అక్కడ ఉన్న ఇందిరా కాలనీ వాసులకు చాలా ఇబ్బందికరంగా ఉండటంతో మారిందని చెప్పడంతో ఎమ్మెల్యే వెంటనే ఆ కాలనీవాసులకు సానుకూలంగా స్పందించి మున్సిపల్ చైర్మన్ కు, కమిషనర్ కు సమస్యను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అక్కడికి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పకనాటి కృష్ణ, మున్సిపల్ ఇంజనీర్ అక్కడికి చేరుకొని వెంటనే హిటాచితో ప్రస్తుతానికి పాపుడు కాలువ బాగా తీసి నీటిని పక్కదారి మళ్ళించారు.ప్రజల సమస్యలను త్వరగా పూర్తి చేసినందుకు స్థానికులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థపై అవగాహన

ఇటిక్యాల జులై 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామంలో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకే బాలల పరిరక్షణ విభాగం బాలలకు ఎదేరయ్యే సమస్యలను ,బడి బయట పిల్లలు ,బాల్య వివాహాలు ,బాల కార్మికులు,బాలల చట్టాలపై జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ అధికారి శివ అవ గాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదూ ఎలాంటి వేదింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తంటోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేయాలని సూచించారు.గ్రామంలోబ ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకురావాలని.0నుంచి 18 సంవత్స రాలలోపు బాలబాలికలకు ఎలాంటి సమస్య వచ్చిన 1098,100 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చెయ్యాలని వివరించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ టీం మెంబెర్ జయన్న, లక్ష్మి మహిళా సమాఖ్య లీడర్లు,నాగవేణి, గోవిందమ్మ,నిరోషా, అంగ న్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలకిక ట్రాఫిక్ నెంబర్లు

భూత్పూర్,జులై 20,ప్రభాతవార్త: పట్టణాలలో తిరిగే ప్రతి ఆటోకు ఇక నుంచి ట్రాఫిక్ నెంబర్ వేయనున్నారు.జిల్లా ఎస్పీ డిజానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు మహ బూబ్‌నగర్ టౌన్ ట్రాఫిక్ పోలీసులు ఈ విషయమై గట్టి చర్యలు చేపట్టారు. మహ బూబ్‌నగర్ పట్టణంలో తిరిగే ఆటో యజమానులు, డ్రైవర్లు ఆటోలకు తమకు సంబంధించిన ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్‌లు,ఆధార్‌కార్డులతో నేటి నుంచి అంటే ఈ నెల 21నుంచి 25వ తేదీ వరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌కు వచ్చి తమ ఆటోలకు ట్రాఫిక్ నెంబర్లు వేయించాలని జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచిశనివారం సాయంత్రంస్పష్టమైన ఆదేశాలుజారీ అయ్యాయి.మరింత సమాచా రం కోసం 8712659317 నెంబర్‌ను సంప్ర దించాలని కూడా పేర్కొన్నారు.

శనైశ్చరస్వామికితిల తైలాభిషేకాలు

బిజినపల్లి,జులై20 ప్రభాతవార్త: నంది వడ్డెమాన్ గ్రామంలో ఆషాడమాసం చతుర్దశి పౌర్ణమి శనివారం నాడు శ్రీ సౌర్ణాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకం గా తిల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం లభిస్తుందని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వరస్వామిని, నువ్వులనూనె, జిల్లెడు పూలు,జమ్మి, జిల్లెడు ఆకులతో స్వామి వారిని పూజించాలని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వ హించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బిజినపల్లి,జులై 20 ప్రభాతవార్త: లింగస్వామిపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకొని మరణించిన పురపాల సురేష్ కుటుంబాన్ని శనివారం మాజీ సర్పంచ్ సందడి రవిం దర్‌రెడ్డి పరామర్శించారు.మృతుని తండ్రి పరశురాములును ఓదార్చి ఆర్థిక సహా యం అందించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మేకల వెంకట్‌రెడ్డి, గంగోజిపురం చెన్నయ్య,గంగనమోనిమల్లేష్,రామయ్య,నాగరాజుగౌడ్,విష్ణువర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపిటీసిని పరామర్శించిన ఎమ్మెల్యే

బిజినేపల్లి,జులై 20 ప్రభాతవార్త: సల్కర్‌పేట మాజీ ఎంపిటిసి ఆంజనేయులు మూత్రపిండాల సమస్యతో చికిత్స తీసుకుంటుండగా శనివారం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే అంజి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులనడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆహా రం సరిపడినంత త్రాగునీరు తీసుకోకపోవడం వల్లే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. అంజికి మెరుగైన వైద్యం అందించాలని ఆసు పత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. చికిత్సతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ మలిచేటి వెంకటస్వామి నాయకులు పులిదండ నగేష్, కత్తి ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ ఆహ్వానం

బిజినేపల్లి,జులై20 ప్రభాతవార్త: తెలంగాణ వీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బిజినపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్,మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ హాజరవుతు న్నట్లు తెలిపారు. ఆహ్వానించిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ బాలరాజుగౌడ్, మాజీ సర్పంచ్‌సుదర్శన్‌గౌడ్,రాజేందర్‌గౌడ్,రామన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, దామోదర్‌గౌడ్, అనిల్, భగవంతుగౌడ్, పూర్ణ, రమణ, చంద్రగౌడ్ ఉన్నారు.

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

చిన్నచింతకుంట,జులై 20 ప్రభాతవార్త: గ్రామీణులకు అందిస్తున్న వైద్యంపై నిర్లక్ష్యం వద్దని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, బాధతో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిం చాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహుల్‌కు ఆదేశించారు.ఆసుపత్రిలో నార్మల్ డెలివరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆసుపత్రి లోపల ప్రతి వార్డును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో ఉంచు కొని ఆసుపత్రి పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించాలని వైద్యాధికారిని ఆదేశిం చారు. ఎవరైనా మద్యం సేవించి ఆసుపత్రిలో సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వైద్యాధికారికి సూచించారు. అంతకు ముందు పెద్ద వడ్డెమాన్‌లోని జిల్లా పరిషత్, మండల ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎపిఎం విష్ణుచారి, ఎంపిఓ అనిల్‌కుమార్ ఉన్నారు.

ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

● ఎడతెరపి లేని వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు రాకుండ చూడాలి ● వనపర్తి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి జులై 20 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేని వర్షాల వల్ల ఇబ్బందులు, రైతు ఋణమాఫీకి సంబం ధించిన సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు.కంట్రోల్ రూమ్ మెంబర్లు 08545-220 351, 08545-233525 జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురు స్తున్నాయి. కాబట్టి ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సమ స్యలు ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రైతు ఋణమాఫీ లో రైతులకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాల న్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవ కాశం ఉందని వాతావరణ శాఖహెచ్చరించడం జరిగిందని, అందు వల్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలని సూచించారు. వర్గాలకు సంబం ధించి ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో పరిష్కరించేం దుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కంట్రోల్ రూం నెంబర్ వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుం

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

దని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రట రీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడి, శిధిలావస్థ లో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అదేసమయంలో పారిశుద్ధ్య, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రెండు రోజులలో టీచర్లను పంపిస్తా

● విద్యార్థులు తప్పనిసరిగా స్కూల్‌కు రావాలి
● జిల్లా విద్యాధికారి రవిందర్

చిన్నచింతకుంట,జులై 20 ప్రభాతవార్త: మండలంలోని ఉద్యాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇప్పటివరకు టీచర్లు రాకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధన సాగక పాఠశాలకు విద్యా ర్థులు రాకుండా వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు పాఠశాలలో పంతులు లేక విద్యార్థుల దుస్థితిని శీర్షికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో శనివారం జిల్లా విద్యాధికారి రవిందర్ ఉద్యాలలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీ లించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. రెండు రోజులలో పాఠశాలకు టీచర్లను పంపిస్తానని విద్యార్థుల తల్లిదండ్రుల కు హామీ ఇచ్చారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై చక్కగా చదువుకోవాలన్నారు. పాఠశాలకు టీచర్లను పంపించి విద్యా బోధన అందించి సకాలంలో సిలబస్ పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చా రు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠ శాల భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో డీఈఓ పరిశీలిం చారు.నిధులు ఉన్న పాఠశాల భవనం అసంపూర్తిగా నిలిచిపో వడంపై వివరణ ఇవ్వాలని గ్రామస్తులు పట్టుబట్టడంతో త్వరలోనే పూర్తి వివ రాలు తెలుసుకుని పనులు జరిగేలా చూస్తానని గ్రామస్తులకు తెలి

విద్యార్థుల, తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ

పారు. పలుమార్లు పాఠశాల నిర్మాణ దుస్థితిని మీకు తెలిపినా స్పందించకపోడంపై డీఈఓ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. నెల రోజులుగా ఉపాధ్యాయుల బదిలీలు ఉండడంతో కొంత ఆలస్యమైంది. త్వరలోనే ఈ పాఠశాల భవన నిర్మాణంపై దృష్టి సారిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పెద్ద వడ్డెమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమై సకాలంలో విధులకు హాజరు కావాలని లేనిచో చర్యలు తప్పవని డీఈఓ హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సకాలంలో సిలబస్‌ను పూర్తి చేసేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. డీఈఓ వెంట ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఆయా పాఠశాల జిహెచ్ఎంలు, సీఆర్పీలు ఉన్నారు.

రైతన్నల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెద్దమందడి జులై 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతి కోసం పాటుపడిందని, రైతు ఋణమాఫీ అమలు చేసి అన్నదాతలకు అప్పుల బాధలు తీర్చిందని వనపర్తి ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం తహశీల్దార్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 8 మందికి షాది ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరి కోసం దళారులను ఆశ్ర యించి మోసపోవద్దని నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యానికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి,పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణ

పురం కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,మాజీ జడ్పిటిసి వెంకటస్వామి,రమేష్‌గౌడ్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీసర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ టైలర్ రవి, నాయకులు, తిరుపతి రెడ్డి, గట్టు యాదవ్, డిశ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, బాలు, వెంకటయ్య, వివేక్, బాబు రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నరేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి

● సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని

వనపర్తి టౌన్ జులై 20 ప్రభాతవార్త: ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి అని వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడితేఎన్నో అనర్థాలు, దుష్పరిణామా లు చోటు చేసుకుంటాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ పిల్లలను శారిరకంగా, మానసికంగా వేధించడంతో పాటు అనేక ఇబ్బందులకు పాల్పడం సరికాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థలో చట్టాలు రూపుదిద్దుకున్నామని వివరించారు. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యేక చట్టాలను ఇందుకోసం తీసుకొచ్చారన్నారు. 1999లో విశ్వ జాగృతి మిషన్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజనాల కేసు నమోదయిందని ఇందుకోసం 2021 లో తీర్పు వెలువరించారని చెప్పారు. విద్యార్థులను ఆటపట్టిం చడం, అసభ్యంగా ప్రవర్తించడం, రౌడీలాగా క్రమశిక్షణ రహితంగా వ్యవహరించడం, అవమాన పరచడం ర్యాగింగ్ నేరం కింద వస్తుందని చెప్పారు. నేరపూరితంగా,బలవంతంగాదాడి చేయడం అక్రమ నిర్బంధ గాయపరచడం బలవంతంగా అఘాయిత్యాలకు పాల్పడం వంటివి ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్ పాల్పడితే 6 నెలల నుంచి 10 ఏండ్ల వరకు జైలు శిక్ష ఉందని 2000 మొదలుకొని 50

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సివిల్ కోర్టు న్యామూర్తి రజని

వేల వరకు జరిమాన విధిస్తారని చెప్పారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 18001805522 నెంబర్ ను ప్రవేశ పెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కార్యనిర్వహకు రాలు కవిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి మళ్లించాలని, ఆకతాలియా పనులకు దూరంగా ఉండాలని సూచించారు. సఖి కేంద్ర ద్వారా మహిళా బాధితులకు అందే సేవలను వివరించి అవగాహన కల్పించారు. సమాజంలో పీడనకు బాధలకు గురై మహిళలు సఖి కేంద్రంను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందుకోసం181 టోల్ ఫ్రీనెంబర్‌ను సంప్రదించాల న్నారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి,డి కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీదేవి,కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ డా.జగదీశ్వర్ కళాశాలసిబ్బంది విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ అలర్ట్

● రానున్న మూడు రోజులు అతి భారీ వర్షాలు
● అప్రమత్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
● పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లరాదు
● వాగులు, నదులు, బ్రిడ్జిల్లా వద్ద బందోబస్తు
● హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 20 ప్రభాతవార్త: రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలను అప్ర మత్తం చేసింది. రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పలు సూచనలు జారీ చేసింది. కెమెరాకు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ చేసింది. పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. జూరాలకు భారీగా ఇంట్లో వస్తుండడంతో 12 గేట్ల ద్వారా దిగువకు నీటిని వదిలారు. దీంతో కృష్ణమ్మ పరుగు పరుగున శ్రీశైలం జలాశయానికి పరవళ్ళు తొక్కుతున్నది.

చెరువులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్...

గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు చెరువులను ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ పరిశీలించారు.వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని మున్సిపల్ సిబ్బందిని అధికారులను ఆదేశించారు. మట్టి మిద్దెలను

నవాబేపేటలో ధ్వంసమైన కల్వర్టు

కూలడానికి సిద్ధంగా ఉన్నఇండ్ల నుంచిప్రజలను బయటకు తీసుకువచ్చి సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని సూచించారు. వర్షపునీరు ఎక్కడ నిల్వ ఉండకుండా ఇండ్ల మధ్య ఆగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉమ్మడి పాలమూరులో భారీ వర్షం ...

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం గంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల ఇండ్లు నేలమట్టమయ్యాయి. భారీ వర్షం కారణంగా పలుచోట్ల రోడ్లు కోతకు గురికావడంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. మహబూబ్‌నగర్‌లో లోతట్టు ప్రాంతాలను ఎస్పీ జానకీ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. మహ బూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మల్లారెడ్డి పల్లిలో పెద్ద ఎత్తున కల్వర్టులు ధ్వంసమయ్యాయి. దీంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడింది.

కోర్టును త్వరగా పూర్తి చేయాలని వినతి

మక్తల్ టౌన్,జులై 20 ప్రభాతవార్త: పోర్టు పోలియో జడ్జి జస్టిస్ జువ్వాడి శ్రీదేవిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. కోర్టు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే జడ్జి శ్రీదేవిని సన్మానించారు. వారితో పాటు మక్తల్ మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, అడ్వకేట్లు ఆడెం శ్రీనివాసులు, దత్తాత్రేయ, సూర్యప్రకాష్, నరెందర్ సాగర్, రామ్మోహన్, రంకుల ఆనంద్, మోహన్, మహేష్, రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసిన ఎమ్మెల్యే: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యా లయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ని కలిసి మక్తల్‌లో ప్రధానమైన సమస్యలు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిపై వెంటనే చర్య తీసుకొని పనులు ప్రారంభించాలని కోరుతూ వాకిటి శ్రీహరి వినతి పత్రం సమర్పించారు. అందులో ప్రస్తావించిన అంశాలలో ముఖ్యంగా సంత కొరకు స్థల సేకరణ, డిగ్రీ కళాశాలతో పాటు విద్య వ్యవస్థల అంశం అలాగే పలు అభివృద్ధి అంశాల మీద విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మెల్యే, మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మారెడ్డి కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

ముక్తార్‌కు ఎమ్మెల్యే అభినందనలు

బిజినేపల్లి,జులై 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముక్తార్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించడంతో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి శనివారం అభినందనలు తెలిపారు. 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన తనకు జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలను ఇవ్వడం పట్ల ఎమ్మెల్సీ కూచ కుల్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్‌లకు ముక్తార్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయ కత్వంలో తనకు పనిచేసే అవకాశం పార్టీ కల్పించిందని